# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఖమ్మం - వరంగల్ - నల్గొండ

ఆదివారం, 16 ఆగష్టు 2026




## గ్రీన్ సిటీ వెంచర్‌లో భారీ మోసం

- 10 ఏళ్లు గడిచినా డెవలప్‌మెంట్ శూన్యం
- ప్రశ్నిస్తే ఎజెంట్లకు బెదిరింపులు
- ఎజెంట్లు గంట శ్రీనివాస్,కందిపాటి విజయ్ కుమార్

డోర్నకల్/మరిపెడ, ఆగస్టు 14(నినాదం)

గ్రీన్ సిటీ వెంచర్ పేరుతో భారీ డెవలప్‌మెంట్ చేస్తామని చెప్పి ప్లాట్లు అమ్మి,దశాబ్దం దాటినా కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఎజెంట్లు ఆరోపించారు. పైగా నిలదీసినందుకు డెవలపర్ బెదిరింపులకు దిగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**అన్నీ హామీలే అమలు శూన్యం:**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో చంద్రు రాజ్‌కుమార్ అనే గ్రీన్ సిటీ వెంచర్ యజమాని జీపీ లేఅవుట్ పేరుతో గ్రీన్ సిటీ **మిగతా 4లో...**



### అంగుళం సుద్ధ ముక్కపై శ్రీకాంతాచారి ప్రతిమ

3




### ప్రజా అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట..

- తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో ముందుకు
- రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెట్టేలా కృషి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి

7



# చరిత్ర ఘనం సమస్యలు అనంతం

2

- కేఆర్ఆర్ కళాశాలకు మౌలిక వసతుల కొరత
- వెయ్యికిపైగా విద్యార్థులు.. వసతుల కోసం ఎదురుచూపులు

కోదాడ, ఆగస్టు 14(నినాదం)

1968లో స్థాపించబడిన కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉంది. ఒకప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ప్రముఖ విద్యాసంస్థగా పేరొందిన ఈ కళాశాల ఎంతో మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, వివిధ రంగాల్లో స్థిరపడిన మేధా వులను తీర్చిదిద్దింది. ఒకప్పుడు 100 మందికి పైగా అధ్యాపకులు, 3 వేల నుంచి 4 వేల మంది విద్యార్థులతో కళాశాల స్వర్ణ యుగాన్ని చూసింది. కాలక్రమంలో ప్రైవేట్ డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు పెరగడంతో విద్యార్థుల సంఖ్య తగ్గింది. అయితే రెండేళ్ల క్రితం కళాశాలకు అటానమస్ హోదా రావడంతో పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది. గతే డాది నుంచి విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ప్రస్తుతం వెయ్యికి పైగా అడ్మిషన్లతో కళాశాల కొనసాగుతోంది. ఈ ఏడాది దోస్త్ అడ్మిషన్ల ద్వారా వివిధ గ్రూపుల్లో 400 మందికి పైగా విద్యార్థులు కొత్తగా చేరారు.



# అర్హులకే ఉచిత సంక్షేమ ఫలాలు అందాలి


- అర్హులను వదలొద్దు.. అనర్హులకు ఉచితాలు ఇవ్వొద్దు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- అర్హత లేని వారు రేషన్ కార్డులను ప్రభుత్వానికి తిరిగి అందించాలి
- భద్రాద్రి కొత్తగూడెం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది
- ఐదు నియోజకవర్గాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలి
- సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని పేద కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగాలి
- పదవులు శాశ్వతం కాదు.. ప్రజల కోసం చేసిన పనులే శాశ్వతం






# చరిత్ర ఘనం.. సమస్యలు అనంతం!

**కేఆర్ఆర్ కళాశాలకు మౌలిక వసతుల కొరత**



## వెయ్యికిపైగా విద్యార్థులు.. వసతుల కోసం ఎదురుచూపులు

**కోదాడ, ఆగస్టు 14(నినాదం)**

1968లో స్థాపించబడిన కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉంది. ఒకప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ప్రముఖ విద్యాసంస్థగా పేరొందిన ఈ కళాశాల ఎంతోమంది మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, వివిధ రంగాల్లో స్థిరపడిన మేధావులను తీర్చిదిద్దింది. ఒకప్పుడు 100 మందికి పైగా అధ్యాపకులు, 3 వేల నుంచి 4 వేల మంది విద్యార్థులతో కళాశాల స్వర్ణయుగాన్ని చూసింది. కాలక్రమంలో ప్రైవేట్ డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు పెరగడంతో విద్యార్థుల సంఖ్య తగ్గింది. అయితే రెండేళ్ల క్రితం కళాశాలకు అటానమస్ హోదా రావడంతో పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది. గతేడాది నుంచి విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ప్రస్తుతం వెయ్యికి పైగా అడ్మిషన్లతో కళాశాల కొనసాగుతోంది.



ఈ ఏడాది దోస్త్ అడ్మిషన్ల ద్వారా వివిధ గ్రూపుల్లో 400 మందికి పైగా విద్యార్థులు కొత్తగా చేరారు.

**మౌలిక వసతుల కొరత...**

విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ కళాశాలలో మౌలిక వసతులు మాత్రం అందుకు అనుగుణంగా లేవు. కళాశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరగా, విద్యుత్ పరిస్థితి కూడా దారుణంగా ఉంది. విద్యార్థుల సౌకర్యార్థం గతంలో ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రస్తుతం సరిగా పనిచేయడం లేదు. కళాశాల రక్షణకు కాంపౌండ్ వాల్ నిర్మించాల్సిన అవసరం ఉంది.

**డిజిటల్ విద్యకు వసతులేవీ?**

వెయ్యికి పైగా విద్యార్థులు ఉన్న కళాశాలలో 200కు పైగా కంప్యూటర్లు, 10కుపైగా ప్రింటర్లు, రెండు జిరాక్స్ యంత్రాలు అవసరమవుతున్నాయి. డిజిటల్ విద్యాబోధన కోసం డిజిటల్ బోర్డులు కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గ్రంథాలయంలో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అకాడమిక్ పుస్తకాలతో పాటు పోటీ పరీక్షల మెటీరియల్ అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. ప్రస్తుతం పోలీస్ ఎస్ఐ సహా వివిధ ఉద్యోగాల నోటిఫికేషన్లు వెలువడుతున్న నేపథ్యంలో కాంపిటేటివ్ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు. కళాశాలలో నీటి అవసరాల కోసం కొత్త బోరు ఏర్పాటు చేయాల్సి ఉంది. పూర్తిస్థాయి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌తో పాటు వాచ్‌మెన్, స్కావెంజర్‌ను నియమించాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రి కూడా సమకూర్చాలి. సెమినార్ హాల్ నిర్వహణకు మెరుగైన మైక్ సెట్‌తో పాటు 300కుపైగా కుర్చీలు ఏర్పాటు చేయాల్సి ఉంది.

**ప్రభుత్వం దృష్టి సారించాలి**

చారిత్రక నేపథ్యం, ఘనమైన గతం ఉన్న కేఆర్ఆర్ కళాశాల ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రులు, అధికారులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కోరుతున్నారు. అవసరమైన నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు కల్పిస్తే కళాశాల మరింత అభివృద్ధి చెంది పూర్వ వైభవాన్ని సంతరించుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

# తల్లాడలో గ్రామ పంచాయతీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు
- సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి సర్పంచ్

**తల్లాడ, ఆగస్టు 15 (నినాదం)**

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో కొనసాగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ పెరికనాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను భావితరాలు ఎప్పటికీ స్మరించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం ఒక వేడుకగా కాకుండా దేశం పట్ల ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేసే పర్వదినంగా భావించాలని అన్నారు. దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ఐక్యత, సమగ్రతను కాపాడుకుంటూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



**తల్లాడ అభివృద్ధే లక్ష్యం**

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమన్వయంతో ముందుకు సాగుతామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. పరిశుభ్రమైన, సుందరమైన, అభివృద్ధి చెందిన తల్లాడ నిర్మాణానికి ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు.

**దేశభక్తి నినాదాలతో హోరెత్తిన ప్రాంగణం**

జాతీయ పతాకావిష్కరణ అనంతరం దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణం మార్మోగింది. పలువురు నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు, ఎంపీవో తల్లాడ ఈవో హరికృష్ణ,ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మ రెడ్డి,నాయకులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ధూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుంటుపల్లి వెంకటయ్య, రాయల రాము, గొడుగునూరి లక్ష్మారెడ్డి, పొట్టేటి జనార్ధన్ రెడ్డి, ధూపాటి శ్రీనివాసరాజు, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, రెడ్డెం రామకృష్ణ రెడ్డి, వేమిరెడ్డి చిన్నకృష్ణ రెడ్డి, షేక్ ఈసుబ్, కొమ్మినేని రామయ్య, కంచెపోగు వెంకటేశ్వర్లు, ముకర ప్రసాద్, మొక్క బసవయ్య, చల్లా నాగులు, కిషోర్ రెడ్డి, ధూపాటి నాగరాజు, ముకర దొనేష్, పెరిక కిరణ్ కుమార్, సంఘసాని శ్రీనివాసరావు, పెరిక స్వర్ణలత, గ్రామ పంచాయతీ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణలో వామపక్షాలదే కీలక పాత్ర

- స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడాలి
- తల్లాడలో సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తల్లాడ, ఆగస్టు 15 (నినాదం)**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తల్లాడ మండల సీపీఎం కార్యాలయంలో శుక్రవారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి నేటి వరకు రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం వామపక్షాలు నిరంతరం పోరాటాలు సాగిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చల్ల నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, నాయకులు చిర్రా లింగయ్య, నాగేశ్, రాము, ప్రసాద్, వెంకట్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## వైరాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వైరా, ఆగస్టు 15 (నినాదం):**

సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తిరన్న, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, మాడపాటి వెంకటేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, కొంగర నాగేశ్వరరావు, శీలం వెంకటనారాయణరెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి**

**తల్లాడ, ఆగస్టు 15 (నినాదం)**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లాడ రింగ్‌రోడ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటూ దేశ ప్రగతిలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. తల్లాడ మండల అభివృద్ధికి ప్రజలందరి సహకారంతో ముందుకు సాగుతామని, ప్రజా సమస్యలను స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వేమిరెడ్డి క్రిష్ణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నంబూరి కనక దుర్గ,ముకర. ప్రసాద్,మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దుండేటి వీర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోవింద్ శ్రీనివాసరావు, రాయల రాము,వేదురు క్రిష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో సండ్ర జన్మదిన వేడుకలకు

# పోటెత్తిన బీఆర్ఎస్ శ్రేణులు

- పండుగ వాతావరణంలో వేడుకలు.. భారీ ర్యాలీతో హోరెత్తిన తల్లాడ
- అభిమాన నాయకుడి కోసం పల్లెల నుంచి తరలివచ్చిన కార్యకర్తలు



**తల్లాడ, ఆగస్టు 15 (నినాదం)**

సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు తల్లాడ మండలంలో పండుగ వాతావరణం తలపించే విధంగాపుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి పిలుపుతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, సండ్ర అభిమానులు తల్లాడ పట్టణానికి తరలివచ్చారు. సండ్ర జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి పైగా బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనడంతో తల్లాడ పట్టణంలో సందడి నెలకొంది. గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావడంతో ప్రధాన రహదారులు జనసందోహంతో కళకళలాడాయి.

**సండ్రపై అభిమానానికి ఇదే నిదర్శనం**

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి మాట్లాడుతూ సండ్ర వెంకట వీరయ్యతో తమకు ఉన్న అనుబంధం, ఆయనపై కార్యకర్తలకు ఉన్న అభిమానానికి తల్లాడలో నిర్వహించిన జన్మదిన వేడుకలే నిదర్శనమన్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలు, కార్యకర్తల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు సండ్ర అని కొనియాడారు.మూడు సార్లు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో సండ్ర వెంకట వీరయ్య తనదైన ముద్ర వేశారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, సాగునీరు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా సండ్రకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సండ్ర వెంకట వీరయ్య హయాంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల బలోపేతానికి కృషి చేయడంతో ప్రజల మనసుల్లో సండ్ర ప్రత్యేక స్థానంసంపాదించుకున్నారని తెలిపారు.తల్లాడ మండలంలోని పల్లెల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తరలిరావడం సండ్రపై ఉన్న అభిమానానికి ప్రతిబింబమని అన్నారు. జన్మదిన వేడుకలు ఒక కార్యక్రమంలా కాకుండా పండుగలా జరగడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.సండ్ర జన్మదిన వేడుకలకు ఇంత పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడంతో తల్లాడ పట్టణంలోని పలువురు వ్యాపారులు, దుకాణదారులు సైతం ఆసక్తిగా గమనించారు. భారీ ర్యాలీతో పట్టణంలో సందడి నెలకొంది.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,దుగ్గిదేవర. వెంకట లాల్,సర్పంచ్ పెరిక నాగేశ్వరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మ రెడ్డి,నాయకులు వనిగండ్ల. అశోక్,దగ్గుల శ్రీనివాస రెడ్డి, కేతినేని చలపతి రావు, మువ్వా మురళి,దిరిశాల దాసురావు, కోడూరు వీర క్రిష్ణ,కోసూరి వెంకట నరసింహ రావు, గొడ్ల ప్రభాకర్, నున్నా తిరుమల రావు, కొమ్మినేని శ్రీనివాసరావు,బద్ధం కోటి రెడ్డి, తూము. శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణ్ రావు, సంఘసాని శ్రీనివాస రావు, పమ్మి క్రిష్ణ రావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, గుండ్ల వెంకటేశ్వర్లు, షేక్ ఈసుబ్, వేమ శ్రీను, రుద్రాక్ష బ్రమ్మం,దగ్గుల రాజశేఖర్ రెడ్డి, రేగళ్ల సత్యం, గుండ్ల నాగయ్య, ఆధురి వెంకటేశ్వర్లు, తాళ్లురి నరసింహ రావు, ఐలూరి శివారెడ్డి,తెల్లూరి రఘు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## జన్మదినం సందర్భంగా శ్రీవారి దర్శనం

- కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర
- ప్రజల సుఖసంతోషాల కోసం శ్రీవారిని వేడుకున్న సండ్ర వెంకట వీరయ్య
- శ్రీవారి సన్నిధిలో జన్మదిన వేడుకలు
- అభిమానులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన సండ్ర

**సత్తుపల్లి,ఆగస్టు 15 (నినాదం)**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తిరుమల చేరుకున్న ఆయన కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం ఆలయ పండితులు సండ్రకు వేద ఆశీర్వచనాలు అందించగా, టీటీడీ అధికారులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవారి సన్నిధిలో జన్మదినాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత శక్తితో పనిచేయాలని ఆకాంక్షించినట్లు సండ్ర పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో భార్య మహాలక్ష్మి, కుమారుడు సండ్ర భార్గవ్ దంపతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల చేరువకు తీసుకెళ్లాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం):**

అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజల మరింత చేరువకు తీసుకువెళ్లి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 8వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల శ్రమ ఫలితంగా మనకు స్వతంత్రం సిద్ధించిందని, మనందరం స్వతంత్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రస్తుతం భారతదేశం వివిధ రంగాలలో పరుగులు పెడుతున్నదని, అంతేకాక దేశంలో చిన్నవయసు. ఉన్న వారు ఎక్కువగా ఉన్న దేశంగా ఉందని ,దీన్ని అవకాశంగా తీసుకొని మరింత అభివృద్ధి సాధించేందుకు మనమందరం దేశానికి సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇదే సమయం లో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అయితే జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములై ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేఎం కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.



**టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మల మధుసూదన్ రెడ్డి, నల్గొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ . ఎల్.వి .యాదవ్ హాజరైనారు. నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, తేలు అన్న రవి, జంపాల చంద్రశేఖర్, ఎం కె ఐ సిద్దిక్, దాడి మధుసూదన్ రెడ్డి, మంద తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

**రైస్ మిల్లర్స్ కార్యాలయంలో..**

**మిర్యాలగూడ :** మిర్యాలగూడ పట్టణంలోనిరైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోళ్ళ రామ్ శేఖర్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి (బాబి) సహాయ కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ కోశాధికారి గందె రాము, మాజీ అధ్యక్షులు గార్లపాటి దనమల్లయ్య, కీర్తి రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ రేపాల అంతయ్య, గుడిపాటి శ్రీనివాస్, సహచర రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.



## మాడుగులపల్లి-దాచారం-చెరుగుపల్లి రహదారి దుస్థితిపై బీజేపీ ఆగ్రహం

**నల్గొండ ప్రతినిధి ఆగస్టు 15(నినాదం )::**

నల్గొండ అసెంబ్లీ పరిధిలోని మాడుగులపల్లి--దాచారం--చెరుగుపల్లి రహదారి గుంతలమయంగా మారి, వర్షం కురిసినప్పుడు మడుగులను తలపిస్తోందని బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన రహదారి పరిస్థితిని పరిశీలించారు. రహదారి అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రోడ్లు వేస్తారా.. రాజీనామా చేస్తారా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నియోజకవర్గంలోనే రహదారుల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ప్రజలు, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇటికాల జానారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటరెడ్డి, భూపాల్ రెడ్డి, రాజీవ్ రెడ్డి, మోహన్ రెడ్డి, నరసింహ, సతీష్ యాదవ్, కడియం సైదులు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజన్‌ను
# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి**



**మిర్యాలగూడ ఆగస్టు 15 (నినాదం ):**
మిర్యాలగూడ రెవెన్యూ సబ్ డివిజన్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందించి డివిజన్ ను నల్గొండ జిల్లాలోని అభివృద్ధిలో ముందు ఉంచుతామని మిర్యాలగూడ ఆర్డీవో ఎస్ రమణారెడ్డి అన్నారు. శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆర్డిఓ రమణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్లో 5378 గృహాలు నిర్మించావు లక్ష్యం కాగా నేటి వరకు 15 76 గృహాలు పూర్తిచేసి గృహప్రవేశం చేయడం జరిగిందన్నారు. 3802 గృహాలు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. డివిజన్ మొత్తంలో 331 చావు కదరాల దుకాణాలలో ఖాళీగా ఉన్న 30 షాపులకు పరీక్ష మౌఖిక పరీక్ష నిర్వహించి 30 మంది డీలర్ల నియామకం చేయడం జరిగిందని మరో 18 రేషన్ డీలర్లకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వన్నట్లు తెలిపారు. డివిజన్లోని 10 మండలాలలో 1.87, 895 కొత్తవి పాతవి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, రేషన్ కార్డుదారులందరికీ ఈనెల 15 నుండి డివిజన్ పరిధిలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డివిజన్లో 2025 - 26 పరిధిలో 1, 994 మందికి మొత్తం రూపాయలు 19 కోట్ల 96 లక్షల రూపాయలు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మంజూరు చేయడం జరిగింది అన్నారు. భూభారతిలో 12, 450 దరఖాస్తులు రాగా 89 50 దరఖాస్తులను పరిష్కరించి నల్గొండ జిల్లా మిర్యాలగూడడివిజన్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ డీఏవో శ్రీనివాస్ శర్మ, ఇంచార్జ్ డిఎస్పి రవి, సీఐలు సోమ నరసయ్య, పి.ఎన్.డి. ప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబ్ అలీ, బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, కౌన్సిలర్లు పెద్ది శ్రీనివాస్ గౌడ్, దీపిక విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్, సిపిఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నేత మస్తాన్, బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి, బంటు సైదులు, రెవెన్యూ అధికార, సిబ్బంది అబ్బాస్, జమాల్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## త్యాగల ఫలితమే స్వాతంత్రం

**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం )**
అమరుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవమని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ ప్రొఫెసర్ వి. వెంకటేషులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు స్వాతంత్ర కాంక్షతో భారతీయులు పోరాడారని గుర్తు చేశారు. అహింసే ఆయుధంగా గాంధీ జీ స్వాతంత్ర పోరాటాన్ని నడిపారని ప్రపంచంలో ఏ దేశం అహింసా మార్గంలో స్వాతంత్రాన్ని పొందలేదని కేవలం ఒక భారతదేశం మాత్రమే అహింస ఆయుధ ముగా స్వాతంత్రాన్ని సంపాదించుకు న్నామని తెలిపారు. ఎన్‌సిసి విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకమండలి సభ్యులు కర్నాటి కిషన్ వైస్ ప్రిన్సిపల్ ఎన్.ఎస్.ఆర్ శాస్త్రి అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగుళం సుద్ద ముక్కపై శ్రీకాంతాచారి ప్రతిమ

**కోదాడ,ఆగస్టు 15(నినాదం):**
తెలంగాణ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతాచారి ప్రతిమను అంగుళం సుద్ద ముక్కపై సూక్ష్మంగా చెక్కి కళాకారుడు కోదాడ పట్టణానికి చెందిన నరేష్ చారి తన ప్రతిభను చాటుకున్నారు. అత్యంత చిన్న పరిమాణంలోనూ ప్రతిమలోని ముఖ కవళికలు, ఆకృతిని స్పష్టంగా కనిపించేలా తీర్చిదిద్దడం విశేషం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంతాచారి చేసిన త్యాగానికి గుర్తుగా ఈ కళాకృతిని రూపొందించినట్లు కళాకారుడు తెలిపారు. సుద్ద ముక్కపై ఇంతటి సూక్ష్మ ప్రతిమను రూపొందించేందుకు ఎంతో ఓపిక, ఏకాగ్రత, నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ అరుదైన కళాకృతిని చూసిన స్థానికులు, ప్రజలు కళాకారుడిని అభినందించారు. శ్రీకాంతాచారి త్యాగాన్ని భావితరాలకు గుర్తు చేసేలా ఈ సూక్ష్మ ప్రతిమ నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.

## ఎంపీడీవో డి.బాలరాజుకు అరుదైన గౌరవం



**గుండాల, ఆగస్టు 15 (నినాదం):**
విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ మండల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న గుండాల మండల అభివృద్ధి అధికారి డి. బాలరాజుకు ఉత్తమ అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అంకిత్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా డి. బాలరాజు ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. గుండాల మండల పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో డి. బాలరాజు ప్రత్యేక చొరవ చూపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారు. ముఖ్యంగా స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టడం వంటి అంశాల్లో ఆయన పనితీరు ప్రశంసలు అందుకుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందేలా కృషి చేశారు. మండల స్థాయిలో పరిపాలనను మరింత ప్రజలకు చేరువ చేస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. విధి నిర్వహణలో అంకితభావం, సమర్థవంతమైన పరిపాలన, ప్రజా సేవ పట్ల నిబద్ధతను గుర్తించిన జిల్లా యంత్రాంగం డి. బాలరాజును ఉత్తమ అధికారిగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు డి. బాలరాజుకు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్‌లోనూ గుండాల మండల అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని ఎంపీడీవో డి. బాలరాజు తెలిపారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గుండాల, ఆగస్టు 15 (నినాదం):**
గుండాల మండల కేంద్రంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా, దేశభక్తి వాతావరణంలో నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, వివిధ విద్యాసంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యావేత్తలు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభభాయ్ పటేల్ తో పాటు అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగ పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. మండల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, విద్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజలు భారత్ మాతాకీ జై, వందే మాతరం నినాదాలతో దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## నేడు బోడేపూడి భవన్లో ఉచిత వైద్య శిబిరం

**వైరా ఆగస్టు 15 (నినాదం):**
వైరా నియోజకవర్గ కేంద్రం బోడెపూడి భవన్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సిపిఐ (ఎం) వైరా పట్టణ కమిటీ బాధ్యులు తెలిపారు. శిబిరంలో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. బిపి షుగర్ తదితర సాధారణ పరీక్షలతో పాటు ఈనెల కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు వివరించారు. నూతనంగా శిబిరానికి వచ్చే వారు గతంలో వాడుతున్న మందులు, రక్త పరీక్షల రిపోర్టులు తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు.



## అసమానతలు లేని సమాజం కోసం యువత పనిచేయాలి

### సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు పిలుపు

**వైరా, ఆగస్టు 16, (నినాదం):**
మనకు స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడిచినా సమాజంలో సామాజిక ఆర్థిక రంగంలో ఇంకా అసమానతలున్నాయని, సమసమాజ స్థాపన కొరకు జరుగుతున్న ఉద్యమాలకు, పోరాటాలకు యువత భుజం భుజం కలపాలని సిపిఐఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాలశ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం వైరా మండల పరిధి లోని, విప్పలమడక గ్రామం గరిడేపల్లి భవన్లో గ్రామ శాఖ కార్యదర్శి గరిడేపల్లి సుబ్బారావు అధ్యక్షతన స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రుద్రాక్షల వెంకటాచారి, ముత్తమాల విజయరాజు, వెదుళ్ళ పుల్లయ్య, నామాల వెంకయ్య, సత్తెనపల్లి శివ, ముత్తమాల వెంకటరత్నం, గరిడేపల్లి పుల్లారావు, తేళ్లూరి వెంకటయ్య, గరిడేపల్లి అనిల్, సత్తెనపల్లి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ సిటీ వెంచర్‌లో భారీ మోసం

(మొదటి పేజీ తరువాయి)

వెంచర్‌ను ఏర్పాటు చేశారు. వెంచర్ చుట్టూ పెన్సింగ్,అంతర్గత రోడ్లు,వాటర్ ట్యాంక్,పార్కులు తదితర సౌకర్యాలు కల్పిస్తామని ఏజెంట్లకు హామీ ఇచ్చి ప్లాట్లు అమ్మించారు. డేవలపర్ రాజ్ కుమార్ మాటలు నమ్మి ఏజెంట్లు కూడా కస్టమర్లకు వివరించి ప్లాట్లను విక్రయించారు. అయితే 9 నుంచి 10 సంవత్సరాలు గడిచినా ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఏజెంట్లపై ఒత్తిడి తీసుకురావడంతో,వారు డెవలపర్‌ను పలుమార్లు నిలదీశారు.

**ప్రశ్నిస్తే బెదిరింపులు.. న్యాయం చేయాలని విజ్ఞప్తి:**
ఈ మేరకు శుక్రవారం బయ్యారం గ్రామస్థులైన ఏజెంట్లు గంట శ్రీనివాస్, కందిపాటి విజయ్‌కుమార్,గంట రేణుక విలేకరులతో మాట్లాడారు. రాజ్ కుమార్ ని,కస్టమర్లు డెవలప్‌మెంట్ గురించి రోజూ అడుగుతున్నారు. మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం అని డెవలపర్ చంద్రు రాజ్‌కుమార్‌కు ఎన్నిసార్లు చెప్పినా ఆయన మాట దాటవేస్తున్నారని వారు తెలిపారు. కస్టమర్ల నుంచి ఒత్తిడి పెరగడంతో మళ్లీ ప్రశ్నించగా,మీరేం చేసుకుంటారో చేసుకోండి. ఎక్కువగా మాట్లాడితే ఏం చేస్తానో చూడండి అంటూ రాజ్‌కుమార్ మరియు అతని అనుచరులు ఫోన్ చేసి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. దశాబ్దం కావస్తున్నా వెంచర్‌లో ఎలాంటి డెవలప్‌మెంట్ లేకపోవడంతో ప్లాట్లు కొన్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏజెంట్లు వాపోయారు. ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.



## పద్మశాలి యూత్ పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కమలాపూర్,ఆగస్టు 15 (నినాదం)**
కమలాపూర్ పద్మశాలి పట్టణ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికంటి రాజేందర్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఆడెపు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మార్గం చైతన్య, ఉపాధ్యక్షులుగా తుమ్మ రాజేష్, చేరాల రోహిత్, కోశాధికారిగా చేనుమల్ల శ్రీకాంత్, కార్యదర్శిగా చేరాల సాయి కిరణ్, సంయుక్త కార్యదర్శిగా ఆడెపు వినయ్, కార్యవర్గ సభ్యులుగా గాజుల అరుణ్, బూర రాజు, చెనుమల్ల రంజిత్, చందనాల నాగరాజు, బైరి వెంకటరమణ, కోమాకుల శంకర్, ఉడుత సురేష్, మామిడాల రాజేష్, తుమ్మ రఘుపతి,మెండు వంశీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి కమలాపూర్ పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్, ప్రధాన కార్యదర్శి పోరండ్ల రమేష్, పట్టణ కమిటీ అధ్యక్షులు బైరి దశరథం శుభాకాంక్షలు తెలిపారు.

# మధిర మున్సిపాలిటీలో ఘనంగా
# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మధిర, ఆగస్టు 15 (నినాదం):
మధిర పట్టణ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించి, జాతీయ గీతాన్ని ఆలాపించారు. అనంతరం చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూ ఎందరో నాయకుల, దేశభక్తుల త్యాగ ఫలితమే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం. దేశ సమగ్రత ను, ఐక్యత ను, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి మన మధిరను పచ్చని సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులే పట్టణ పరిశుభ్రతకు కారణమని, ఆరోగ్య పరిరక్షణకు అసలైన వెన్నుముక లని కొనియాడారు. వారి సేవలను గుర్తించి, పురపాలక సంఘం తరఫున పురుష కార్మికులకు రెండు జతల యూనిఫాం దుస్తులు, మహిళల కార్మికులకు నాణ్యమైన చీరలను బహుమతిగా అందజేశారు. ఇది వారికి బహుమతి మాత్రమే కాదని, వారు శ్రమించే కష్టానికి అత్యున్నతమైన గౌరవం అని స్పష్టం చేశారు. మధిర అభివృద్ధిలో వారు చూపుతున్న నిబద్ధత అందరికీ ఆదర్శనీయమని ప్రశంసిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్, తహసిల్దార్ రాంబాబు, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పురపాలక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మధిర కోర్టులో ఘనంగా వేడుకలు..**

మధిర కోర్టు ఆవరణలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని న్యాయమూర్తులు దీప్తి వేముల, నిష్కా పాత్రుడు ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలాపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. తదనంతరం న్యాయమూర్తులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని గుర్తు చేస్తూ, అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దీప్తి వేముల, నిష్కా పాత్రుడు, ఏపీపీ జన్ను భద్రయ్య, మధిర సిఐ రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు, సీనియర్ న్యాయవాదు లు వాసంశెట్టి కోటేశ్వరరావు, సుంకు మోహన్ దాస్, దిరిశాల జగన్మోహన్రావు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, బార్ అసోసియేషన్ కోశాధికారి తూములూరి సంధ్య, కోర్టు సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# అశ్వాపురం మండలంలో ఘనంగా వేడుకలు







అశ్వాపురం, ఆగస్టు 15(నినాదం):
భారతదేశ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అశ్వాపురం మండలవ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఇతర విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి భావంతో నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి భారతమాతకు వందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల ధైర్యం, త్యాగం, స్ఫూర్తి వల్లే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అశ్వాపురం మండలంలో ఎక్కడ చూసినా జాతీయ జెండాలు రెపరెపలాడుతూ దేశభక్తి వాతావరణం నెలకొంది. స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని పలువురు పేర్కొన్నారు. దేశ ప్రగతికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా నిజాయితీగా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం అనేది కేవలం వేడుకలకే పరిమితం కాకుండా.. దేశం పట్ల బాధ్యతను గుర్తుచేసే పవిత్రమైన రోజని, అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సమైక్యత, శాంతి, అభివృద్ధి కోసం కృషి చేయడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పలువురు పేర్కొన్నారు. మొత్తంగా అశ్వాపురం మండలవ్యాప్తంగా జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ సమైక్యత, అమరవీరుల స్మరణతో ఘనంగా సాగాయి. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుకున్నారు.

# మణుగూరులో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు





మణుగూరు ఆగస్టు 15 (నినాదం):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ప్రధాన రహదారుల వెంటఊరేగిస్తూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించి జాతీయ జెండాను ఎగురవేసినారు. జాతీయ జెండాకు వందనం సమర్పించారు అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో రవీంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని సిఐ నాగబాబు ఆలపించి జెండాను ఎగరవేశారు. అలాగే మణుగూరు సింగరేణి కాలరీస్ జీఎం ఆఫీస్ లో జి ఎం దుర్గం రామచందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జీఎం దుర్గం రామచందర్ ఉత్తమ అవార్డు కార్మికులను సన్మానించారు. అలాగే సింగరేణి కాలరీస్ లో పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా గురజాల గోపి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. దేశ ఐక్యత సమగ్రత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని అని పిలుపునిచ్చారు. మహిళల అభివృద్ధి సాధికారత కోసం రేణుక అక్షరం మహిళా మండలి చేస్తున్న కార్యక్రమాలు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.
### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

డోర్నకల్ /మరిపెడ (నినాదం)
మరిపెడ పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. వేడుకలకు ప్రభుత్వ విప్-డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో క్రిష్ణవేణి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, సొసైటీలో చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్ లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు పానుగోతు రాంలాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎమ్మార్వో, ఎంపిడిఓ, కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, ఆర్పీలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ భావాన్ని చాటారు. పాఠశాల విద్యార్థుల దేశభక్తి నృత్యాలు, దేశభక్తి గీతాలు కార్యక్రమానికి మరింత శోభ చేకూర్చాయి..

**గ్రామాల్లో రెపరెపలాడిన జాతీయ జెండా...**

మరిపెడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశానికి సేవ చేసే గుణాన్ని యువకులు అలవాటుకోవాలని గ్రామ సర్పంచులు అన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం

మహదేవపూర్ ఆగస్టు 15, (నినాదం);
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకారం అందించడం అభినందనీయం. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాలకు గూడూరి రమేష్ తన తల్లిదండ్రులు పుల్లయ్య లక్ష్మీదేవి, సోదరుడు సారంగపాణి, మిత్రుడు చికోటి రాజశేఖరం జ్ఞాపకార్థం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు బహుమతులను అందించారు. బాలికల పాఠశాలకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పోటీ పరీక్షలకు పోటీపడుతున్న విద్యార్థులకు యూత్ ఫర్ సొసైటీ వారు ఉచిత పుస్తకాలను అందజేశారు. బొమ్మాపూర్ పాఠశాలకు రాచర్ల శ్రీకాంత్ మాధవి దంపతులు మైక్ సెట్ ను అందించి వారి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యనభ్యసించే పాఠశాలలకు దాతలు సహకారాలు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాతల సహకారాలను స్థానిక సర్పంచులు హసీనాబాను, చంద్రశేఖర్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ ల చేతులమీదుగా అందించారు. వేరు వేరు చోట్ల జరిగిన ఈ కార్యక్రమాలలో యూత్ ఫర్ సొసైటీ సభ్యులు రాజ్ కుమార్, రామనాథం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాచర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మహదేవపూర్ ఆగస్టు 15, (నినాదం);
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్, పలిమెల మండలాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లోని గ్రామపంచాయతీలలో సర్పంచులు, మండల పరిషత్ కార్యాలయాలలో ఎంపీడీవోలు, పిఏసిఎస్ లో చైర్మన్, వ్యవసాయ శాఖలో, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పార్టీ కార్యాలయంలో పార్టీల అధ్యక్షులు, వివిధ యూనియన్లలో అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా మండలాల కార్యక్రమాలలో సర్పంచులు హసీనాబాను, ఎల్లుల సరిత, మోతే నీలా రాణి, సమ్మిరెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, ప్రభాకర్, గురుసింగ బాపు, పిఏసిఎస్ లో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, పోలీస్ స్టేషన్లో సిఐ వెంకటేశ్వర్లు, పలిమెల లో ఎస్సై సాయి శశాంక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కం అశోక్, దండెర రాజేందర్, బిఆర్ఎస్ అలీమ్ ఖాన్, బిజెపి రాంశెట్టి మనోజ్ , ప్రెస్ క్లబ్లో అధ్యక్షుడు ముబీన్ తో పాటు పలు కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.





# అమరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

కొత్తగూడెం ఆగష్టు 15 (నినాదం):
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని చర్మకారుల సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ అన్నారు. చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సాబీర్ పాషా మాట్లాడుతూ చర్మకారుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చర్మకారులకు ఇళ్ల స్థలాలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల ఏర్పాటు, కార్పొరేషన్ రుణాలు అందేలా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కూసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ భగత్‌సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, రాణి రుద్రమదేవి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల త్యాగాలు, సేవల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

**చర్మకారుల సమస్యలు పరిష్కరించాలి**

చర్మకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలని కోరుతూ చర్మకారుల సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి వినతిపత్రం అందజేశారు. కేటాయించిన స్థలానికి సంబంధించిన అంశాలతో పాటు చర్మకారుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తమ సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించి న్యాయం



చేయాలని కోరారు. కార్యక్రమంలో చర్మకారుల సంఘం ప్రతినిధులు,కొత్తగూడెం మున్సిపల్ మేయర్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో..**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ జి. ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ స్టేషన్‌ను జాతీయ జెండాలతో అలంకరించారు.

**సమాన హక్కులు అందరికీ దక్కాలి: మద్దెల శివకుమార్**

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులు పొంది, స్వాతంత్ర్య ఫలాలు సమానంగా అనుభవించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్



అన్నారు.సమాచార హక్కు చట్టం సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంజీవరాజు మాట్లాడుతూ అవినీతి, అక్రమాలను వెలికితీయడమే సమాచార హక్కు చట్టం సాధన సమితి లక్ష్యమ న్నారు. కార్యక్రమంలో పలువురు నాయ కులు, కళాకారులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

**విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో**

విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతిశ్రీతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, ఇతర కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## సత్తుపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి, ఆగస్టు 15 (నినాదం)**
సత్తుపల్లి పట్టణంలోని శ్రీ సర్దార్ జలగం వెంగళరావు మున్సిపాలిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కటింగ్ షాపుల బంద్ విజయవంతం

**రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్**

**మిర్యాలగూడఆగస్టు 15 (నినాదం):**
స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రేట్లు పెరుగుదల పై కటింగ్ షాపుల బందు ను నాయి బ్రాహ్మణులు శనివారం సంపూర్ణంగా బందు చేయడం జరిగిందని పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహ అన్నారు. అనంతరం పట్టణంలోని చింతపల్లి బైపాస్ రోడ్ లో గల నూతన కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ హాజరై సంఘ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అందరూ కలిసికట్టుగా ఉంటే సాధించలేనిది ఏది ఉండదని,సంఘ సభ్యులు సూచించిన రేట్ల ప్రకారం ప్రతి ఒక్కరు తీసుకోవాలని సంఘం యొక్క నియమ నిబంధన ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. అనంతరం రేట్ల పట్టిక పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షులు,మాజీ అధ్యక్షులు, జిల్లా సంఘ సభ్యులు,సీనియర్ సంఘ సభ్యులు, కోశాధికారి,కార్యదర్శి పట్టణ సర్వ సభ్యులు, నాయి బ్రాహ్మణ సోదరులందరూ పాల్గొన్నారు.



## మా ఊరికి బస్సు కావాలి సార్..

**బుడ్డోడి మాటకు మంత్రి స్పందన.. వారం రోజుల్లోనే నెరవేరిన కల!**

**కల్లూరు, ఆగస్టు 15(నినాదం )**
ప్రజాదర్బార్‌లో ఓ బుడ్డోడి చిన్న కోరిక.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తక్షణ స్పందనతో వారం రోజుల్లోనే నిజమైంది. “మా ఊరికి బస్సు కావాలి సార్” అంటూ మంత్రి పొంగులేటిని అడిగిన ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన క్రిశాంత్ అనే బాలుడి మాట అధికార యంత్రాంగాన్ని కదిలించింది. ఇటీవల కల్లూరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో బాలుడు తన గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరాడు. బాలుడి విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన మంత్రి.. ఆర్టీసీ అధికారులను ఆదేశించి బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో కేవలం వారం రోజుల్లోనే ఎర్రబోయినపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీంతో బాలుడి కోరిక నెరవేరడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.మధిర ఆర్టీసీ డిపో నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో ఎర్రబోయినపల్లికి బస్సు సర్వీసులు నడుస్తాయని డిపో మేనేజర్ దేవరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోట్రు అర్జున్‌రావు మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్‌ను శాలువాతో సత్కరించారు.అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సమక్షంలో బస్సు సర్వీసును ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీసీఎం రాంచందర్, కిన్నెర ఆనంద్, ఎర్రబోయినపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాటి స్వాతంత్రోద్యమ కారుల ప్రాణ త్యాగమే ఈ స్వేచ్ఛకు మూలం

**ఇల్లందు, ఆగస్టు 15, (నినాదం) :**
ఇల్లందు కోర్టు ఆవరణంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఇల్లందుకోర్టు ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది అమరవీరుల ప్రాణం త్యాగం చేశా రని, వారి ప్రాణ త్యాగాల ఫలితమే మనందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, దేశ స్వాతంత్ర పోరాటంలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని వారి సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవడం ఎంతో గర్వంగా ఉందని ఎందరో స్వాతంత్ర సమరయోధుల ఆత్మ బలిదానంల వల్లే మనకి స్వాతంత్రం సిద్ధించిందని అందరం స్వేచ్ఛగా, స్వాతంత్రం, జీవిస్తున్నామని వారి ఆశయాలు సాధన కోసం కలిసికట్టుగా పనిచేసే ఆవశ్యకత ఎంతగానో ఉందని, పౌరులు అందరూ అన్ని రంగాల్లో రాణించాలని దేశ అభివృద్ధి కోసం తమ







వంతుగా కృషి చేయాలని ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించి దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, కోర్టు సూపర్డెంట్ శ్రీరంగం రామకృష్ణ, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లందు బిడ్డ లక్ష్మి రచన ఐఏఎస్ సాధిచటం మన ఊరికే గర్వకారణం : ఎమ్మెల్యే కోరం**

ఇల్లందు పట్టణానికి చెందిన బానోత్ లక్ష్మీ రచన ఐఏఎస్‌గా ఎంపిక కావడం మన ఊరికి జిల్లాకి ఎంతో గర్వకారణం మని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మార్గదర్శిని పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా ఆమెను ఘనంగా సన్మానించి, హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు లక్ష్మీ రచన విజయం స్ఫూర్తిదాయకం. పట్టుదల, కృషి ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె



నిరూపించారు.భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది : హెచ్ఎం నామ**

మన దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే తీర్చిదిద్దుకుంటుందని చెన్నంగుల గడ్డ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బానోత్ నామ అన్నారు. శనివారం చెన్నంగులగడ్డ బాలుర ఆశ్రమ పాఠశాలల్లో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా హెచ్ఎం నామ మువ్వన్నెల జెండాలు ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర ఉద్యమ కాలం నాడు ఉద్యమంలో పాల్గొన్న నాయకుల వేషధారణలో చూపర్లను అలరించారు. పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలు గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రతిభగలచిన వారిని సైతం ఘనంగా శాలువాలు కులమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తొర్రూరు, ఆగస్టు 15(నినాదం న్యూస్):**
తొర్రూరు డివిజన్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సొసైటీలు వివిధ పార్టీల కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ధీరజ్ కుమార్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో గణేష్ డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి కృష్ణ కిషోర్, పోలీస్ స్టేషన్ లో సిఐ గణేష్ ఆర్టీసీ డిపోలో డిఎం ప్రసన్న లక్ష్మి,మున్సిపాలిటీలో కార్యాలయంలో చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, తహసిల్దార్ కార్యాలయంలో జి. శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు రవీంద్ర చారి,సగర భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమ హరిప్రసాద్, మార్క అరుణ్ కుమార్, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, కార్మిక సంఘాలు, వివిధ పార్టీలు, ప్రవేట్ సంస్థలలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. డివిజన్ కేంద్రంలో సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

స్వాతంత్ర్యం సాధించడంలో ఎందరో మహనీయుల త్యాగాలు వెలకట్టలేని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ లతో కలిసి రవీంద్ర చారి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడంలో అనేకమంది మహనీయులు చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. మహనీయుల ఆశయసాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మడూరు సర్పంచ్ బంగారు రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల కుమార్,గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, చిత్తలూరి



శ్రీనివాస్, జక్కా మహబూబ్ రెడ్డి, చెవిటి సుధాకర్, జటోత్ రవి నాయక్, జక్కుల రాంరెడ్డి, ముద్దం మహబూబ్ రెడ్డి, దొంగరి రేవతి శంకర్, వెంకట్ రెడ్డి, నల్లపు రాజు రాజేష్ యాదవ్, పింగిలి ఉష, బిజ్జాల అనిల్,మహేష్ యాదవ్, వల్లపు యాకయ్య, మహేశ్వరి,పంజా కల్పన,అనిత, యశోద,భవాని, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆత్మకూర్ మున్సిపాలిటీలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని తహసిల్దార్, మున్సిపల్, ఎంపీడీవో వ్యవసాయ మార్కెట్ రిజిస్టర్, మహిళా సమాఖ్య, ఈజీఎస్, కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ నాగమణి, తాసిల్దార్ కార్యాలయంలో షేక్ చాంద్ పాషా, వ్యవసాయ మార్కెట్ లో చైర్మన్ రహమతుల్లా, ఎంపీడీవోశ్రీరామ్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ శివకుమార్, ఎస్ఐ జయన్న కార్యాలయంలో , కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నాగేశ్వర్ జాతీయ జెండాను ఎగరవేసి 80వ స్వాతంత్ర్య శుభాకాంక్షలు పట్టణ ప్రజలకు తెలిపారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన వేడుకలకు మునిసిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, కమిషనర్ నరేష్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవకుమార్ యాదవ్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో**

ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ జాతీయ జెండా ఎగురవేసి కార్యకర్తలకు



నాయకులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు నాగేశ్వర్, చిన్నపాగ శ్రీనివాసులు, రెహమతుల్లా తులసి రాజ్ యాదవ్ ఆనాడు దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది అమరులయ్యారని వారి త్యాగం ఫలితాలే నేడు మన అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కమలాపూర్:** కమలాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్ కుమార్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి గుండె బాబు, పోలీస్ స్టేషన్‌లో సీఐ నవీన్, మార్కెట్ యార్డులో చైర్మన్ తవుటం ఝాన్సీరవిందర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి బి వేణు,మండల వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి శ్రీధర్,ఇందిరా క్రాంతి భవనం లో ఎ పి ఎం లలిత,కాంగ్రెస్, బీఆర్ ఎస్, బిజెపి పార్టీల కార్యాలయాలలో పార్టీల నాయకులు, మండలం లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు,ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల్లో ప్రదానోపాధ్యాయులు,ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధికారులు, జాతీయ జెండాలను ఎగుర వేశారు.





## 6వ బెటాలియన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి ఆగష్టు 15 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చాతకొండలోని 6వ బెటాలియన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ సేవ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి విశిష్ట సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురా వాలని సూచించారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ హెచ్. అబ్దుల్ రషీద్, ఏ.ఓ సత్యవతి, ఆర్ఐలు జె. లెనిన్ బాబు, బి. జానయ్య, ఆర్ఎస్సైలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది, మినిస్టీరియల్, యూనిట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ

**అశ్వాపురం, ఆగస్టు 15 (నినాదం):**



మండల పరిధిలోని తుమ్మలచెరువు ప్రాథమిక పాఠశాలలో శనివారం సుమారు 60 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, ప్యాడ్స్, పెన్నులతో కూడిన విద్యా సామగ్రి ని మొండికుంటకు గ్రామానికి చెందిన శ్రీ శివ భువనేశ్వరి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ప్రొప్రైటర్ సోమ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమార్తె భువనేశ్వరి విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సంద ర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులను చదువుపై మరింతగా ప్రోత్సహించేందుకు విద్యా సామగ్రిని అందించడం అభినందనీయ మని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తి పెరుగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ ఎట్టి నరేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పరకాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**హనుమకొండ,ఆగస్టు 15, (నినాదం):**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు పరకాల పట్టణ కేంద్రానికి రానున్నారు. సుమారు 500 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేయనున్నారు. పరకాల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తిరుమలాయపాలెం ( నినాదం ఆగస్టు 15)**
మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ లూథర్ విల్సన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ఎంపీడీవో ఎస్.కే. సిలార్ సాహెబ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలంలోని 40 గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు మండల వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారామ్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత చెడుదారులు పట్టకుండా ఒక గోల్ కోసం పనిచేయాలని జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. మండలంలోని సరస్వతి విద్యాలయంలో స్కూల్ చైర్మన్ గూగుల్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎవర్ ఫైన్ పాఠశాలలో స్కూల్ కరెస్పాండెంట్ మేరీ కుట్టి జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలంలోని 40 గ్రామ్ పంచాయతీలలో సర్పంచులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సామాజికార్య కేంద్రంలో సూపరిండెంట్ కృపా ఉషశ్రీ జత జెండా ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధరావత్ సుజాత, సుబ్లేడ్ సర్పంచ్ సంగ బత్తుల స్వాతి సుమన్ రెడ్డి, జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి మండల పరిషత్ సూపరిండెంట్, ఆయా గ్రామాల కార్యదర్శులు ప్రజలు మండలంలోని పలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. స్థానిక మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ రమా కుమారి జాతీయ జెండా ఆవిష్కరించారు.

# ప్రజా అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట..

- తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో ముందుకు
- రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెట్టేలా కృషి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగష్టు 15(నినాదం):**
ప్రజాభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దానికి అనుగుణంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను చిరస్మరణీయం అన్నారు. మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ తెలంగాణను విశ్వవేదికపై సగర్వంగా నిలబెట్టేందుకు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రెడ్డి కల్పం అమలు చేస్తున్న పథకాలను గూర్చి వివరించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందచేశారు.అనంతరం వివిద శాఖల ద్వారా లబ్ధి దారులకు అసెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై



సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, డిఆర్డీఏ, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, వైద్య ఆరోగ్యశాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించారు. అనంతరం డా బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓలు హరికృష్ణ, రవీందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నల్గొండ ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం):
స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్)లో శనివారం నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాదం అనిల్, కార్పొరేటర్లు మామిడి కార్తిక్, అల్లి సుభాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి గార్లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

**వలిగొండ** : మండలంలోని లింగరాజుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బొడిగె లింగస్వామి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షుడు గంధమల్ల గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. వేములకొండ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు బుంగ బాబు జాతీయ జెండాను ఎగుర వేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబెల్లి వెంకటేశం, ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్, మండల పరిషత్ మాజీ కోప్షన్ సభ్యులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ గడ్డం భిక్షపతి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎల గందుల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు పులిపలుపుల రాములు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దశరథ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ భీమా నాయక్, గ్రామ పంచాయతి కార్యాలయంలో సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ గరిసె రవి, మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ పంచాయతి కార్యాలయాలలో సర్పంచులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో అధికారులు, యూనియన్ నాయకులు, మండల ఆర్య వైశ్య సంఘం, ఆటో యూని యన్ల ఆధ్వర్యంలో జాతీయ జాతీయ పతాకాలను ఎగురవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పరశు రాములు, ఎన్‌సిసి ఆఫీసర్ సురేష్ కుమార్, అద్దంకి మురళి, విజయ్ కుమార్, గోపి, సైదా, వెంకటాచారి, మృదుల, స్వప్న, బిక్షం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**ఆటో యూనియన్.. పంద్రాగస్టు పండుగ**

**నూతనకల్** : స్వయంకృషి ఆటో యూనియన్ అధ్యక్షుడు పిట్టల సైదులు ఆధ్వర్యంలో 80వ పంద్రాగస్టు జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు సభ్యులు కలిసి ఈ పంద్రాగస్టు పండుగ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు మురళి,అశోక్,రవి,మహేష్,పాషా కలీం, నాగయ్య, ఉపేందర్ రెడ్డి, మల్లేష్,సతీష్ పాల్గొన్నారు.

**వేములపల్లి** : మండలంలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్క రించి సగౌరవంగా వందనం సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమలత జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంపై ఇన్చార్జి ఎంపీడీవో జ్యోతి, పీఏసీఎస్ కేంద్రంలో చైర్మన్ జడరాములుయాదవ్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ సుచరితలు జాతీయ జెండాను ఎగురవేయగా, ఆయా గ్రామపంచాయతీల్లో సర్పంచులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం కృషి చేసిన మహనీయుల సేవలను, త్యాగాలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరి, ఆర్ఐలు మహేందర్‌రెడ్డి, స్పందన, ఏవో కిశోర్ నాయక్, పశువైద్యాధికారి అశోక్, సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, ఏపీఓ శ్రీనివాసరెడ్డి, ఏపీఎం రేణుక, రేగట్టె రవీందర్‌రెడ్డి, రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, మాలి కాంతారెడ్డి, చిత్ర సాంబమూర్తి, పెదమాం భరత్, శ్రీను, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, హాజి, వినోద్ పాల్గొన్నారు.



**కోదాడలో పతాక ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పద్మావతి**

**కోదాడ** : యువత దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన స్వాతంత్ర యోధుల ఆశయాలను సాధించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. 80 వ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే పలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణలో కార్యక్రమా లలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గాంధీ పార్కు, గ్రంథాలయం,మహిళా సమాఖ్య కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను ఎగరవేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ జాతీయ జెండాను ఎగరవేశారు. కోదాడ మార్కెట్ కమిటీ కార్యాల యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుప తమ్ము సుధీర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




**అనంతగిరిలో...** అనంతగిరి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కమలాకర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుష్మ ,వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి అందె సతీష్, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఏడుకొండలు , అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ,గ్రామపంచాయతీ పరిధిలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండాను ఎగరవేసారు. ఈ సందర్భంగా మహనీయులు ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

**హుజూర్నగర్** : హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మండల కేంద్రాలు, గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుండగా జైహింద్, భారత్ మాతాకీ జై నినాదాలతో ఆయా ప్రాంతాలు మార్మోగాయి. చిన్నారులు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశ సమగ్రతకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలోని హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఎక్కడ చూసినా జాతీయ జెండాలతో దేశభక్తి చాటుతూ ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

వైరా, ఆగస్టు 15( నినాదం):
స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని దేశంలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్పష్టం చేశారు. వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరం శెట్టి సీతారాములు ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంపుడి రోశయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, పమ్మి అశోక్, డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు కాపా మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డ పుల్లయ్య, పాలేటి నరసింహారావు, పొదిలి హరినాద్,ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చా బుజ్జి, బి.డి.కే రత్నం,ఏదునూరి సీతారాములు,





కన్నెగంటి నగేష్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, పల్లపు కొండలు, పెద్దప్రోలు లక్ష్మయ్య, సూతకాని జైపాల్, తేల్లూరి వీరయ్య, కౌన్సిలర్లు మోరు శ్రీకాంత్, గోరింట్ల పిచ్చారావు, రావంబంటి బల రామయ్య, బత్తుల సుమతి,వణితి సైదులు, ఉంద్రు శ్యాంబాబు,మిట్టపల్లి నాగి,మిట్టపల్లి శ్రీను,గ్రంధి ప్రవీణ్, మిట్టపల్లి రాఘవ రావు, జాలాది రామకృష్ణ ,తెనాలి రాము,రేచర్ల సత్యం, బుడిగె వెం కన్న , చేరుకూరి శ్రీను, దురిశెట్టి నరసింహారావు, కురిచేటి. వెంకటేశ్వర్లు, గాజుల. మహేష్, పువ్వాళ్ళ. రాము,బాలమ్మ,షేక్. పండు, వాంకుడోత్ .బిక్కు, నారపోగు రవి, ఆది. ఆనంద రావు, కొల్లి రమేష్, బొడ్డు కష్టయ్య, పర్సా. రవి, వేముల రత్నాకర్, పానేం. భాస్కర్, గుడిమళ్ళ జ్ఞానరత్నం,తోటకూర శ్రీకాంత్, కన్నెగంటి శ్రీను, చెరుకూరి కిరణ్, షేక్.అజీజు, సయ్యద్ అన్వర్ పాషా, మొదుగు లక్ష్మయ్య, గుడిపూడి సురేష్, మేరుగు వెంకటేశ్వర్లు, నాగరాజు, చింతనిప్పు ప్రసాదు, దామ రవి, షేక్ సత్తార్, జాలాది రమేష్, బొర్రా గోవిందా రావు, కాంగ్రెస్ కార్య కర్తలు , అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ కార్యాలయంలో**

వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, భగత్ సింగ్ సుభాష్ చంద్ర బోస్, అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, వైరా పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**వైరా గాంధీ చౌక్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన వనమా విశ్వేశ్వరరావు**

వైరా గాంధీ చౌక్ లో వర్తక సంఘం అధ్యక్షులు జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వైరా వాసవి కళ్యాణ మండపంలో అధ్యక్షులు డాక్టర్ . పెరుమాళ్ళ కృష్ణ మూర్తి జెండాను ఆవిష్కరిం చారు. గాంధీ చౌక్ లో వాసవి వనిత క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

తొర్రూరు, ఆగస్టు 15 (నినాదం):
బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య తల్లి పెదగాని సోమక్క, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్ను తండ్రి వెంకటనారాయణ యాదవ్ ల దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బాధిత కాంగ్రెస్ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు సకాలంలో అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూర్ రవీంద్ర చారి, తొర్రూరు వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు జాటోత్ నెహ్రు నాయక్, గంజి విజయపాల్ రెడ్డి, చాపల బాపురెడ్డి,చిత్తలూరి శ్రీనివాస్, మేకల కుమార్,జక్కా మహబూబ్ రెడ్డి,మిత్ర శ్రీనివాస్, వెంకటాచారి, బంగారు రమేష్, పింగిలి ఉష, నరేష్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్, వెన్నం సోమిరెడ్డి, పంజా కల్పన, మహేష్ యాదవ్, శీలం హరిత, అనిత, యశోద, భవాని, రమేష్ నాయక్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు,

# అర్హులకే ఉచిత సంక్షేమ ఫలాలు అందాలి

- అర్హులను వదలొద్దు.. అనర్హులకు ఉచితాలు ఇవ్వొద్దు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- అర్హత లేని వారు రేషన్ కార్డులను ప్రభుత్వానికి తిరిగి అందించాలి
- భద్రాద్రి కొత్తగూడెం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది
- ఐదు నియోజకవర్గాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలి
- సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని పేద కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగాలి
- పదవులు శాశ్వతం కాదు.. ప్రజల కోసం చేసిన పనులే శాశ్వతం



కొత్తగూడెం, ఆగస్టు 15 (నినాదం)

అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అర్హులను వదలొద్దని, అనర్హులకు ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించవద్దని సూచించారు. రాష్ట్రంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని, ఆకలి అనే మాట వినిపించకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆహార భద్రతలో భాగంగా అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తూ కుటుంబంలోని ప్రతి సభ్యునికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అదనపు వ్యయం చేస్తున్నప్పటికీ నిజమైన పేదల కడుపు నింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించుకోవడంతో పాటు, పిల్లలను ఉన్నత విద్య చదివించి మంచి ఉద్యోగాలు సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి అన్నారు. పేద కుటుంబాలు శాశ్వతంగా అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గమని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూనే పిల్లల విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించడం ద్వారా పేద కుటుంబాలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదుగుతాయని అన్నారు.

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకృతి సంపద, పచ్చని అడవులు, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలకు నిలయంగా ఉందని మంత్రి అన్నారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డుకు రూ. 420 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ కోసం గుర్తించిన స్థలాన్ని పరిశీలించేందుకు కేంద్ర మంత్రిని కలిసి ఫిజిబులిటీ రావాలని కోరినట్లు వెల్లడించారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు మరో జాతీయ రహదారిని మంజూరు చేయించామని, దీంతో హైదరాబాద్‌కు తక్కువ సమయంలో చేరుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. జిల్లాలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అదేవిధంగా పాండురంగాపురం నుంచి మల్కాన్‌గిరి వరకు రైల్వే లైన్ మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి అన్నారు. పదవులు శాశ్వతం కాదు.. ప్రజల కోసం చేసిన పనులే శాశ్వతమని మంత్రి అన్నారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదని, ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు . ప్రజాప్రతినిధులు పదవులను ప్రజా సేవకు ఉపయోగించుకోవాలని, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సాగునీరు, రహదారులు, రైల్వే, విద్య, పరిశ్రమలు, మౌలిక వసతులు, పర్యాటక రంగాల్లో జిల్లాను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు నియోజకవర్గాల వారీగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కొత్తగూడెం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మధ్యాహ్నం శాఖ అధికారి కిషోర్ బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ ఆఫీసర్ నవీన్ మృతి కేసులో
# నలుగురు వేటగాళ్ల అరెస్ట్



పాల్వంచ/బూర్గంపాడు,ఆగస్టు 15 (నినాదం) :

అడవి జంతువులను వేటాడేందుకు అక్రమంగా అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఖీదీూ) బానోతు నవీన్ దుర్మరణం పాలైన ఘటనలో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పాల్వంచ డీఎస్పీ కార్యాలయం శనివారం (15.08.2026) పత్రికా ప్రకటనలో వెల్లడించింది. బూర్గంపాడు పోలీసులు చేపట్టిన వేగవంతమైన దర్యాప్తులో ఈ వేటగాళ్ల ముఠా గుట్టురట్టయింది.

**విధుల నిర్వహణలో ఘోర ప్రమాదం**

ఈ నెల 11వ తేదీ రాత్రి నకిరేపేట అటవీ ప్రాంతంలో కొందరు అక్రమంగా కరెంట్ వైర్లు అమర్చి అటవీ జంతువులను వేటాడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఖీదీూ నవీన్, డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ (ఠ=ూ) అనార్కలి మరియు ఇతర సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అటవీ ప్రాంతంలో గాలింపు జరుపుతుండగా, నిందితులు ముందస్తుగా అమర్చిన ప్రమాదకర విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు తగలడంతో నవీన్ తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై డీఆర్వో అనార్కలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

**పక్కా సమాచారంతో నిందితుల అరెస్ట్**

ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలిస్తుండగా, లక్ష్మీపురం గ్రామంలోని ఆవుల నాగిరెడ్డి నివాసంలో ముగ్గురు నిందితులు నక్కినట్లు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించిన ఆవుల నాగిరెడ్డి (44, ట్రాక్టర్ డ్రైవర్), దాసరి నరేష్ (35, మటన్ షాప్ నిర్వాహకుడు), తాటి వీరబాబు (28, కూలీ)లను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వీరిని విచారించగా వచ్చిన సమాచారం ఆధారంగా నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ఉంటున్న నాలుగో నిందితుడు కన్నెదారి అనంతయ్య (58, వ్యవసాయం)ను అతని నివాసం వద్ద అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి బైండింగ్ వైర్లు, గడ్డపలుగు మరియు ఖాళీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

**వన్యప్రాణుల వేట తీవ్రమైన నేరం**

వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ వైర్లు ఉపయోగించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, ఇది అత్యంత ప్రమాదకరమైన చర్య అని అధికారులు స్పష్టం చేశారు. ఇటువంటి వైర్ల వల్ల అమాయక అటవీ జంతువులతో పాటు తనిఖీలకు వెళ్లే అటవీ, పోలీసు అధికారులు మరియు సాధారణ ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అరెస్టయిన నలుగురు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## వేద పాఠశాలలో 108 బిందెలతో శివునికి జలాభిషేకం

**జలాభిషేకంలో పాల్గొన్న మహిళా భక్తులు**

వైరా, ఆగస్టు 15 (నినాదం):

భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వేద పాఠశాల ప్రాంగణంలో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఒక వెయ్యి ఎనిమిది బిందెలతో శివునికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భగవాన్ సత్య సేవా సమితి జిల్లా, రాష్ట్ర నాయకులు నరసింహారావు, సుధాకర్ రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం వర్షాలు కురవాలని రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు జల కళ తో నిండాలని, శివునికి వరుణ యాగం చేపట్టామని తెలిపారు. శివునికి 108 ఎనిమిది బిందెలతో జలాభిషేకం నిర్వహించా మన్నారు. శివుని అనుగ్ర హం ప్రతి ఒక్కరికి అందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి వైరా కన్వీనర్ కుమార్, భక్తులు కన్యధారి హను మాయమ్మ, చింతోజు నాగేశ్వరరావు, సీత, డాక్టర్ బానోతు చంద్రా వతి, లయన్స్ క్లబ్ సభ్యులు పెనుగొండ ఉపేందర్ రావ్, తోట కూర శ్రీకాంత్, ఉయ్యూరు రామకృష్ణ, వై బుచ్చి రామారావు, స్థానికులు పాల్గొన్నారు.




## 17వ వార్డులో సండ్ర జన్మదిన వేడుకలు..

కల్లూరు, ఆగస్టు 15(నినాదం):

మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల రాజ్‌కుమార్ కేక్ కట్ చేసి సండ్ర వెంకటవీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు కనపర్తి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. సండ్ర వెంకటవీరయ్య ప్రజల కోసం నిరంతరం పనిచేసిన నాయకుడని, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమని అన్నారు. సండ్ర వెంకటవీరయ్యకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల కృష్ణ, లక్కినేని రఘు, కొరకొప్పు ప్రసాద్, బీ.వీ., బాణోత్ కృష్ణ, చింతలపూడి కృష్ణ, వెంకటరత్నం, ఇంతియాజ్, గుండ్ల నర్సింహారావు, కిరణ్ ,బోబోలు, హనుమంతురావు, పండు, రామకృష్ణ, ఇస్మాయిల్‌తో పాటు పలువురు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.






## అమరుల త్యాగఫలం మన స్వాతంత్ర్యం

వైరా,ఆగస్టు 15 (నినాదం) :

ఎందరో అమరుల త్యాగఫలమే మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయ కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ లో ఆమె మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. మనతోపాటు స్వాతంత్ర్యం సంపాదించిన కొన్ని దేశాలు ఈనాటికీ వెనకబడే ఉన్నాయని, మన దేశం ఎంతో కొంత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాల బ్రిటిష్ వారి పరిపాలనకు చరమగీతం పాడి ఆనాటి మన నాయకులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి స్వాతంత్రాన్ని సాధించారని, వారిని మనం గుర్తు చేసుకొని వారి మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి, బాడిషా రమణయ్య, తోట రమేష్, రాకేష్, జబ్బా సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా స్వాతంత్య్రం

- ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్
- ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండా ఆవిష్కరించిన దారా రమేష్



**కొత్తగూడెం, ఆగస్టు 15 (నినాదం)**

మహానీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లక్ష్మీదేవిపల్లిలోని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం వద్ద వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దారా రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి మువ్వన్నెల పతాకానికి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ... అనేకమంది దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి దేశానికి స్వేచ్ఛను అందించారని గుర్తుచేసుకున్నారు. మహానీయుల త్యాగనిరతిని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని, సమాజ సేవలోనూ ప్రత్యేక ముద్ర వేస్తున్నారని తెలిపారు. యువత దేశభక్తిని పెంపొందించుకుని, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా, మండల స్థాయి నాయకులు, సంఘ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం

- ప్రజల గుండెల్లో కేసీఆర్ పాలన..
- మరో రెండేళ్లలో గులాబీ విజయం తథ్యం!
- రామవరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మిన్నుముట్టిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు
- ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి




**కొత్తగూడెం, ఆగస్టు 15 (నినాదం)**

కొత్తగూడెం టౌన్ 15వ డివిజన్ పరిధిలోని రామవరం మెయిన్ సెంటర్‌లోని బిఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద శనివారం భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఆవిష్కరించారు. అనంతరం నాగయ్య గడ్డ ప్రాంతంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు అక్బర్, గొడ్ల శీను, వినయ్, మనోజ్‌ల సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్వతంత్ర వేడుకల్లో మోరే పార్వతితో కలిసి పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రామవరం వీధులన్నీ దేశభక్తి నినాదాలు, బిఆర్ఎస్ శ్రేణుల ఉత్సాహంతో మారుమోగాయి.

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం: కాపు సీతాలక్ష్మి**

జెండా ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... బ్రిటిష్ నిరంకుశ పాలనను పారదోలి దేశానికి స్వేచ్ఛాప్రాప్తి కలిగించేందుకు ఎందరో వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి బలిదానాలు ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. నేటి యువత ఆ మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రతీ పౌరుడూ దేశం పట్ల గౌరవాన్ని, త్రివర్ణ పతాకం పట్ల అతులితమైన భక్తిభావాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు.

**మరో రెండేళ్లలో తెలంగాణలో గులాబీ జెండా ఎగురుతుంది!**

తెలంగాణ ప్రజల సంక్షేమం కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో గడిచిన పదేళ్లలో రాష్ట్రంలో ఎన్నో చారిత్రాత్మక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రతి ఇంటా వెలుగులు నింపామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పరిపాలనను కోరుకుంటున్నారని, రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సంబరాలలో బిఆర్ఎస్ పార్టీ కీలక నాయకులు గడప రాజయ్య, కార్పొరేటర్ గోవాడ గుణ చరిత్, సునీత, ఖాజా, బాబు జానీ, షమ్మీ, సూరిబాబు, అనీఫ్, ఎండీ పాషా, ఖాజా భక్ష్, సుందర్ పాసి, పూర్ణ, మనోజ్, అక్బర్, గొడ్ల శీను, వేణు, టార్జాన్, లక్కినేని షణ్ముఖ, సోహెబ్, సమీర్, సిద్ధూలతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మోటకొండూరులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మోటకొండూరు:ఆగస్టు 15 (నినాదం)**

మోటకొండూరు పట్టణ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ–ప్రైవేటు పాఠశాలలు, గ్రామ పంచా యతీ వివిధ రాజకీయ పార్టీల కార్యాల యాలు, సామాజిక సేవా సంస్థలు,కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలు, సంస్థల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు.పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందడిగా సాగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు,యువతీ యువకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

మోటకొండూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయం వద్ద బీజేపీ మండల అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు,మండల పదాధికారులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ఊపిరిగా...

- నీతి, నిజాయితీలకు నిలువుటద్దం జె.స్వర్ణలత లేనినా
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారిణిగా అవార్డు స్వీకరణ

**కొత్తగూడెం, ఆగస్టు 15 (నినాదం) :**

సమాజ సేవే పరమావధిగా, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిరంతరం శ్రమిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ అధికారిణి జె.స్వర్ణలత లేనినాకు మరొక అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమె కనబరిచిన అసమాన సేవలకు గాను రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా "జిల్లా ఉత్తమ ఉద్యోగిని" అవార్డును అందుకున్నారు. క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విజయాల పరంపర స్వర్ణలత లేనినా సేవా ప్రస్థానం ఈనాటిది కాదు. క్షేత్రస్థాయి ఉద్యోగిగా తన ప్రయాణాన్ని ప్రారంభించి, నేడు జిల్లా స్థాయి అధికారిణిగా ఎదిగినంత వరకు ఆమె పనిచేసిన ప్రతి జిల్లాలోనూ తనదైన ముద్ర వేశారు. మారుమూల, ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాతృ–శిశు మరణాల నివారణే ధ్యేయంగా ఆమె చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను ఇచ్చాయి. ముఖ్యంగా గర్భం దాల్చిన నాటి నుండి బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు (తల్లి–బిడ్డల 1000 రోజుల సంరక్షణ) అత్యంత పటిష్టంగా నిర్వహించారు. ఏజెన్సీ లోతట్టు ప్రాంతాల్లోని గిరిజన గర్భవతులు, బాలింతలు, పసిపిల్లలకు పోషకాహారం అందించడంలో మరియు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడంలో ఆమె అహర్నిశలు శ్రమించారు.సొంత కుటుంబాన్ని మరచి... ప్రజలనే కుటుంబంగా భావించి: నీతి, నిజాయితీ, సమయపాలన మరియు ప్రజాసేవలో రాజీపడని నైతికతకు ఆమె చిరునామాగా నిలిచారు. వ్యక్తిగత స్వార్థాన్ని, సొంత కుటుంబ సమయాన్ని పక్కనబెట్టి, జిల్లా ప్రజల సంక్షేమాన్నే తన సొంత కుటుంబ బాధ్యతగా భావించి విధులు నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చిట్టచివరి లబ్ధిదారునికి కూడా సమర్థవంతంగా అందేలా ఆమె క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

**అభినందనల వెల్లువ :** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం పట్ల జిల్లా కలెక్టర్, మహిళా ఉద్యోగులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గిరిజన సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. స్వర్ణలత లేనినా నాయకత్వంలో పనిచేయడం తమకెంతో గర్వకారణమని, ఆమె సేవలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలను తెచ్చిపెట్టాలని సహోద్యోగులు, అభిమానులు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బందిని అంగనవాడి టీచర్ నుండి జిల్లా కార్యాలయ సిబ్బంది వరకు అందించిన సహాయ సహకారాలు నాకు ఈ గౌరవ మర్యాదలు తెచ్చిపెట్టాయని, మునుమందు కూడా ఇదే ఉత్సాహంతోటి పనిచేసే గిరిజన ప్రజలకు మరింత చేరువై పోషకారలోపరహిత జిల్లాగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

## త్రివేణిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం, ఆగస్టు 15 (నినాదం)**




80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు (పీడియాట్రిషన్) డాక్టర్ కొడాలి సాయి సందేశ్, త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రసంగాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కొడాలి సాయి సందేశ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది ఎందరో త్యాగజీవుల ప్రతిఫలమని, దానిని నవీన భారతదేశంలో ఆర్థిక, సామాజిక, ఆధునికత భారతదేశాన్ని నిర్మించేది నేటి పౌరులేనని తెలుపుతూ త్రివేణి విద్యార్థిని విద్యార్థులు ముందుంటారని ఆశిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలుపుతూ దేశ ఐక్యత, సమగ్రత, బాధ్యతాయుతమైన । పౌరులుగా ఎదగాల్సిన అవసరాన్ని విద్యార్థులకు తెలియజేసినారు. విద్యార్థులు క్రమశిక్షణతో కలిగి వుండి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని త్రివేణి–కృష్ణవేణి సంస్థల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీశ్, గొల్లపూడి వీరేంద్రచౌదరి, సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీ క్రిష్ణ, ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, పాఠశాల యాజమాన్యం విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించేలా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి

**కొత్తగూడెం, ఆగస్టు 15 (నినాదం)**

ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్య ఫలాలు లభించాయని జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ సమన్వయ కర్త, మాజీ వైద్యారోగ్యశాఖ సంచాల కులు డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కుని కొత్తగూడెంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం అనేక రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. వికసిత్ భారత్--2047 లక్ష్యంతో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదో స్థానంలో ఉందని, 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. స్వాతంత్రం వచ్చిందని సభలు చేసి సంబరపడిపోగానే సరిపోదు సాధించిన దానికి సంతృప్తి చెంది అది విజయం అనుకుంటే సరిపోదు అంటూ గేయాన్ని అయన వినిపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంబరాలు చేసుకోవడంతోనే బాధ్యత పూర్తికాదని తెలిపారు. దేశం మనకు ఏమిచ్చిందన్నదాని కంటే.. దేశానికి మనం ఏమిచ్చామనే విషయాన్ని ప్రతి పౌరుడు ఆలోచించాలని సూచించారు. రాజకీయ ప్రతినిధిగా, దేశ పౌరుడిగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నామా లేదా అన్నది ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.



**మౌలిక వసతుల కల్పనపై దృష్టి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతం కావడంతో మౌలిక వసతుల కల్పనలో కొంత వెనుకబడి ఉందన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లాలో అనేక మంది ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

**అన్ని ఎన్నికల్లో పోటీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. రానున్న అన్ని ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసి తన సత్తా చాటుతుందని అన్నారు. సెప్టెంబరులో ఖమ్మంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

## మూడు ప్రాంతాల్లో ఫ్రీజర్ బాక్సుల పంపిణీ



డాక్టర్ జి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని మూడు ప్రాంతాల్లో ఫ్రీజర్ బాక్సులను పంపిణీ చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. సుజాతనగర్ మండలం సింగభూపాలెం, పాల్వంచ మండలం కోడిపుంజులవాగు గ్రామపంచా యతీలతో పాటు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఆర్‌సీఎం చర్చికి ఒక్కొక్క ఫ్రీజర్ బాక్సును అందజేశారు. ఆయా ప్రాంతాల ప్రజలు అవసరమైనప్పుడు వీటిని ఉచితంగా వినియోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలనే లక్ష్యంతో జి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఆరేళ్లుగా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణతోపాటు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులు వచ్చే వరకు మృతదేహాలను భద్రపరిచేందుకు ఇబ్బందులు లేకుండా ఫ్రీజర్ బాక్సులను అందిస్తున్నట్లు చెప్పారు. కులమతాలకు అతీతంగా మానవత్వంతో సేవ చేయడమే ట్రస్ట్ లక్ష్యమన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని పేదలకు విద్య, వైద్య రంగాల్లో సహకారం అందిస్తామని తెలిపారు. త్వరలో నియోజకవర్గంలో మొబైల్ వైద్య సేవలను ప్రారంభించి, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలు, నిరుపేద కుటుంబాలకు వైద్య సేవలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు రాము యాదవ్, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మిర్యాల రామకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి నరేష్, కొత్తగూడెం నాయకుడు శ్యామ్ జోగారావు, ట్రస్ట్ మేనేజర్ అంజి, సింగభూపాలెం సర్పంచి కిన్నెర వెంకన్న, కోడిపుంజుల వాగు సర్పంచి మహేశ్వరి, మహేష్ ఆర్.సి.యం ఫాదర్ బాలస్వామి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సమాజ సేవతోనే సంతృప్తి

**నూతనకల్,ఆగస్టు 15 (నినాదం):**

సమాజ సేవతోనే సంతృప్తి లభిస్తుందని జెడ్పిహెచ్ఎస్ పెదనెమిల పాఠశాలకు ప్రముఖ వ్యాపారవేత్త ఈగ ప్రసన్నకుమార్ రూ. 1.50 లక్షల విలువ గల డెస్క్ బెంచీలు,టేబుల్,బీరువా,రాత పుస్తకాలు,క్రీడా సామాగ్రి పాఠశాల విద్యార్థులకు అందజేశారు. వ్యాపారవేత్త ప్రసన్నకుమార్ మాట్లాడుతూ..సమాజంలో విద్య ద్వారానే మార్పు సాధ్యమన్నారు. క్రమశిక్షణ,వినయ శీలత కలిగిన విద్యార్థులే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా రాణిఇచ్చి సమాజానికి మేలు చేస్తారని వివరించారు. సమాజానికి సేవ చేస్తే తమకు ఏదో ఒక రోజు ఏదో ఒక రూపంలో తిరిగి వస్తుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. సమాజం బాగుంటేనే మనం కూడా బాగుంటామన్నారు.ఈనాటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివయ్య, సర్పంచ్ లావణ్య మధుసూదన్ రెడ్డి,ఉప సర్పంచ్ నరేష్, కార్యదర్శి శృతి,ఎస్ఎంసి చైర్మన్ రాణి,హరికృష్ణ చారి,ఉమారాణి, వెంకటయ్య,సువర్ణ లక్ష్మి, ప్రశాంతి, సుధీర్ కుమార్,సైదయ్య, విజయలక్ష్మి ,సిఆర్పి రవీందర్, గ్రామ ప్రజలు,పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు ,పాల్గొన్నారు.



## ఇంపాక్ట్ కామన్ ఫార్మర్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులకు ఘన సన్మానం

**తిరుమలాయపాలెం (నినాదం ఆగస్టు 15)**

తిరుమలాయపాలెం మండలంలోని తెట్టెలపాడు క్రాస్ రోడ్డు సమీపంలో సాయి కృష్ణ నర్సరీలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఇండియన్ కామన్ ఫార్మర్ అధ్యక్షులు బొమ్మగాని నరసింహారావు ఆధ్వర్యంలో తెట్టెలపాడు పిండిప్రోలు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు బొమ్మగాని పెద్ద గోపయ్య బొమ్మ గాని చుక్కమ్మ పప్పుల తిరుపమ్మ దొరేపల్లి యశోదమ్మ అను స్వాతంత్ర్య సమరయోధులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బొమ్మగాని నరసింహారావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని నరసింహారావు టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు దొంతగాని లాలు బిల్లగిరి వెంకటేశ్వర్లు గుంజి యాకూబ్ బింగి మల్సూర్ బొమ్మగాని శ్రీను అంతంగి శ్రీను బింగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్కంఠగా మినీ వాలీబాల్ టోర్నమెంట్

### విజేతలకు బహుమతులు అందజేత

**తల్లాడ, ఆగస్టు 15 (నినాదం)**

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని క్రీడాకారులకు శనివారం నిర్వహించిన మినీ వాలీబాల్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా సాగింది. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు చల్లా వెంకట్, చల్లా గోపయ్య, కోచ్ నాగరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. టోర్నమెంట్‌లో అక్షయ్ టీం ప్రథమ స్థానం, ఉపేంద్ర టీం ద్వితీయ స్థానం, భార్గవ్ టీం తృతీయ స్థానం సాధించాయి. విజేతలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడలతో పాటు చదువుల్లోనూ రాణించాలని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమితో కుంగిపోకుండా మరింత పట్టుదలతో సాధన చేసి తదుపరి పోటీల్లో విజయం సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గుంటుపల్లి భానుసాయి, తల్లాడ మండల వాలీబాల్ ప్లేయర్స్ అధ్యక్షులు ధారావత్ కృష్ణ, షేక్ మెహరాజు, ముస్తఫా, స్థానిక పెద్దలు సంఘసాని శ్రీనివాసరావు, ఖమ్మంపాటి ఇశ్రాయేలు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేత....

**మోటకొండూరు: ఆగస్టు 15(నినాదం)**

గ్రామీణ స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామానికి చెందిన దాత రాగిరి రితీష్ తన ఉదారతను చాటుకున్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆయన తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ యూనిఫామ్స్‌ను ఉచితంగా బహుకరించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత రాగిరి రితీష్‌తో పాటు గ్రామ సర్పంచ్ నగేశ్ అతిథులుగా హాజరై విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగిరి రితీష్ మాట్లాడుతూ...విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల ప్రత్యేక అభిమానం కనబరిచి,వారిని ప్రోత్సహిస్తూ ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేసిన (బాబు జగ్జీవన్ రావు విగ్రహ దాత) దాత రాగిరి రితీష్‌ను సర్పంచ్ నగేశ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపతి నరేందర్, ఉపసర్పంచ్ అంజిరెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఘనంగా శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ బొల్లేపల్లి శ్రీనివాస్, రాగిర్ జ్ఞానేశ్వర్,నరసింహులు, పాల సంఘం చైర్మన్ రామచంద్ర రెడ్డి, సంజీవ,నాగరాజు,సబిత,మంజుల, హేమలత, మహేష్, శ్రీహరి, సిద్ధులు, గురవయ్య, ఉపాధ్యా బృందం తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి, ఆగస్టు 15(నినాదం):**

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ ఆజాం శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి శనివారం బాధిత నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆజాం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేగట్టె రవీందర్‌రెడ్డి, రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, వెంకటయ్య, శ్రీను, కృష్ణ, గిరి, శ్రీనివాసరెడ్డి, హాజి, సోహెల్, చంటి తదితరులు ఉన్నారు.